# తీయని తెలుగు అక్షరం అజరామరం



గ్రుడ్డును చీల్చుకొని కోడిపిల్ల బయటపడ్డట్టు
తల్లిగర్భం నుంచి నేనీ లోకంలో పడగానే
తొలిసారిగా కళ్ళు తెరిచిన క్షణం మా అమ్మ
ముఖం చూసాను.
అ ఆ.. అన్న రెండు అక్షరాలు కనపడ్డాయ్
'అ' అనే నేను అమ్మనురా, 'ఆ' అను రెండోది 'ఆవు' అనే గోవమ్మరా!
అక్కడ అయ్యవారు నా పలకపై రాసిన 'ఓం' అక్షరాన్ని చూసి
నా రెండు కళ్ళు రెండు గన్నేరు మొగ్గల్లా విచ్చుకున్నాయి
మా ఇంటి పక్కన కళ్ళెంలో కోడిపిల్ల గింజలు ఏరుకుతిన్నట్టు
నేను నల్లరేగడిలాంటి పలక పొలంలో పుట్టగొడుగుల్లా...
తలకట్టు దీర్ఘాలతో పుట్టుకొస్తున్న ఒక్కో అక్షరాణ్ణి
కళ్ళకద్దుకుని... గుండె గూటిలో దివ్వెలుగా వెలిగించుకున్నాను
గుణింతాలను జీరంగుల్లా నా మెదడు అగ్గిపెట్టెలో దాచుకున్నాను
తెలుగు పదాలను వాక్యాలను సీతాకోక చిలుకల్ని చేసి
రంగు రంగు కలల కల్హారాల తోటల్లో ఎగురవేసి
గెంతు లేశాను
మా ఇంటి పెరట్లో మల్లెతీగల పందిరినిండి
గుండు మల్లెలు గుబాళించి
నా దేహ తీగనిండా అక్షరాలు
పుష్పించి కవితాసుమాలై
పరిమళించాయి
నిజం చెప్పాలంటే నేను
అక్షరాలా! అక్షరాల
వ్యామోహంలో
పడిపోయాను
రాత్రిళ్ళు వెల్లకిలా పడుకుని
మిద్దెపై నుండి నింగివైపు
చూస్తుంటే
నల్లని ఆకాశపు చీరపై అక్షరాలు నక్షత్రాల్లా నిగనిగలాడు
తున్నాయి
సప్తవర్ణ శోభితమైన ఇంద్రధనస్సుమహారాన్ని మెడలో వేసుకున్న
సరస్వతిలా
మా తెలుగు బోధకురాలు రాగాలు తీసి పద్యాలు పాడుతుంటే...
అర్థాలు, ప్రతిపదార్థాలు, ఉత్పత్తులన్నీ రాగకింకిణులై మ్రోగుతున్నాయి
అన్ని భాషలకు మూలం అక్షరాలే కదా! అందరి భావాలకు మూలం
అక్షరం కదా!
మా అమ్మ స్థనాల నుండి నేను గ్రోలింది వర్ణమాలలోని క్షరాలే కదా!
తెలుగు భాషామతల్లి కావ్యమందార
మకరంద మాధుర్యాలు మధువులు!
అందుకే బహుశ నేను కవినైయుంటాను
అమ్మ ప్రేమఅమృతం! అక్షరం అజరామర
మని భావిస్తాను!

– బిక్కి కృష్ణ,
ఫోన్ : 9912738815



## తిరిగి రావా తాతా! దిక్కెవ్వరని పోతున్నావా?

## మా వృద్ధాప్యం మీకు భారమైందా? ఆడ శిశువుల్ని చిదిమి చంపేస్తారా?

నా చిటికెనవేలు ఆసరాగా అందిస్తే అడుగులేశారురా మీరు... నడవలేక ఓడిపోతే నాపై ఈ ఊతకర్రను విసిరారు. అనురాగం, ఆత్మీయతలను పంచి మిమ్మల్ని పెంచా... అవసాన దశలో అశ్రద్ధ చూపుతారా? వయసు అందరికి వస్తుంది... ఆ తర్వాత మీరూ. అంతే. వృద్ధుల దినోత్సవం అంటూ మమ్మల్ని ఇలా గాలికి వదిలేసారా? కుప్పల్లో, స్మశానాల్లో బ్రతికుండ గానే పారేస్తారా?

తాతయ్య ముఖంలో ఇంద్రధనుస్సు వెలిగిపోయే మోమున ఆహ్లాదమేది / ఆప్యాయతల ఆనవాళ్ళేది / అవన్నీ గతంగతః / వేటల్లో అమ్మనాన్నల / నిరాశల హాలాహలాన్ని / నిట్టూర్పులతో సేవిస్తూ కాంతిని కోల్పోతున్న వార్ధక్య పూలు / ఎవరికి కావాలి? ఎవరు ఆశిస్తున్నారు!

వృద్ధాప్యాన్ని హుందాగా భరిస్తున్న తల్లులు తండ్రులు గోప్యంగా కాలం గడుపుతున్నారు.

పక్షులెగిరిపోయాక / గూళ్ళ జ్ఞాపకాలను మిగుల్చుకున్న / ఒంటరి వృక్ష సమాహారాలయ్యాయి / జీవితం గంధపు చెక్కని / అరవై ఏళ్ళు నిరంతరాయంగా అరగదీసుకున్నకుని సుమసౌరభగంధాన్ని / ప్రతిఫలంగా వచ్చే ఫించను ఇంధనంతో / బతుకు అందించిన వాళ్ళ/ అదృష్టపు కోరలందుకున్నారు. ఈమధ్య తండ్రి ఫించను యివ్వలేదని కొడుకులు తండ్రిని ఇంటినించే గెంటేసారట.

జారిపోతున్న జవసత్వాలు / తడబడుతున్న అడుగులకు / చేతికర్రను ఊతకు తెస్తాయి / నమ్ముకున్న ఆఖరి సందర్భం / వెలసిన దృశ్యమై / మండుతున్న కట్టెల్లో బూడిదయైపోతుంది...

సత్తువ సడలిన ఒళ్ళు, సరిగ్గా కనబడని కళ్ళు, ఆటుపోట్లతో సాగిన అజీవన సముద్రయానంలో అది వారికి ఆఖరు మజిలీ... వారి సంతానం తల్లిదండ్రుల త్యాగాన్ని పెంపకాన్ని గుర్తించకపోవడమే విషాదం. వారి ముందు చేతులు చాచి నిలబడాలంటే మధనపడతాయి. తమ దీనత్వాన్ని వారి ముందు పరచడానికి ఆ కళ్ళు చెమర్చుతాయి.

బంధుత్వాలూ, బంధనాలు ఆకాశంలోని తెల్లమబ్బుల్లా వర్షం కురిపించకుండా తేలిపోయినట్లు వృద్ధుల జీవితం కృద్ధమైపోతుంది. రవీంద్ర కవీంద్రుడు గాంధీ ఆశీస్సులను తిరస్కరిస్తూ – మహాత్మా **నాకీ 80 సంవత్సరములే క్లేశంగా పరిణమించింది. వంద సంవత్సరాలు ఆయుర్దాయం వద్దనే వద్దన్నారు.**

# అల్ల నేరేడిపండు-ఆరోగ్యమిచ్చునండ్రు!

## -నేరేడు పండు తిననివాడు- నేరమే చేసేనండ్రు!
## -తినుటకు హాయిగా ఉండు- తినని వారి కనారోగ్యముండు
## -తీపిగా కున్ననూ శరీర తీపులను మాపునండ్రు!

# జంబూ ఫలము ఔషధీ గుణం కలది!

## మన ద్వీపంలో ఎక్కువగా పెరగడం వలన భరత ఖండమును జంబూ ద్వీపం అనడం కద్దు!



జంబూ ద్వీపే, భరతవర్షే, భరతఖండేయని ప్రవచించుకోవడాన్నిబట్టి, భారతదేశంలో జంబూఫల వృక్షాలెక్కువగా ఉన్నట్లుతోస్తున్నది. గాకున్ననూ ఔషధవృక్షాలకు భారతదేశం పెట్టినది పేరు. మునులు సహితమూ దేశంలోని ఎన్నో వృక్షాలందు ఔషధీశక్తులున్నట్టు గ్రహించారు. చవనుడు వంటి ఋషులు వృక్షాల మూలికల్నుంచీ ఆయుర్వేదం మందులను తయారుచేసారు. జలధి నుంచీ భువిని పైకెత్తిన ఆదినారాయణున్ని వైద్య'నారాయణు'నిగా కొలిచే సాంప్రదాయం భారత్‌లో సహస్రాబ్దాలుగా వస్తూంది.

భారతదేశంలో ఉన్నన్ని జంబూ వృక్షాలు మరేదేశంలోనూ లేవు. జంబూ ఫలములనే మనవాళ్ళు నేరేడు పండ్లు అంటారు.కొంచెం తీపీ, కొంచెం వగరూ రుచిగల ఈ ఫలం అండాకారంలోనూ, కోలగానూ ఉం టుంది. ఇవి వర్షాకాలంలో ఎక్కువగా వస్తాయ్. వేసవికాలంలో వచ్చే మామిడి పండ్లను తిన్నవారి శరీరానికి వర్షాకాలంలో వచ్చే పండ్లు ఎంతో రుచిగా ఉంటాయ్. ఈ పండులోగల ఆరోగ్య లక్షణాలూ, ఔషధగుణాలూ వేరే పండ్లలోనూ ఉండవంటారు. నేరేడు పండు ఛాయయే వేఱు. పచ్చగానూ, ఎర్రగానూ, ఆ రెండూ కాని, ఓ విధమైన రంగులో ఉం టాయ్. ముదురు గులాబీ, ముద్దమందారపు రంగుయనీ కూడా అనుకోవచ్చు. సీతారామలక్ష్మణులు అడవుల్లో ఈ నేరేడుపండునే ఇష్టపడితినేవారట. శబరి కూడా ఈ పండ్లనే శ్రీరామచంద్రునికి ఫలహారంగా భుజింపచేసింది. భరతఖండంలో పండే ఈ పండును పోర్చుగీసువారు యూరోపు, అమెరికాదేశాలకు తీసుకుని వెళ్ళారు. మధుమేహం, క్యాన్సర్ వ్యాధి, క్షయ, దగ్గువంటి వ్యాధులను తగ్గించడంలో ఈ పండ్లు ప్రత్యేకత గాంచినవి. ఆయుర్వేద వైద్యులూ, హెల్లోపతి వైద్యులూ, ఈ పళ్ళగుంజుతో ఎన్నో మందులు కనిపెట్టారు. వైనును (సారా) కూడా తయారుచేసారు. వాళ్ళు దీనిని "రోజ్ ఏపిల్ ఫ్రూట్" అంటారు. ఈ చెట్టులోని ఫలమే గాకుండా ఆకులు, చెట్టు బెరడు 'రక్తపోటు' కెంతగానో పనిచేస్తుంది. విటమిన్ ఏ,సి,లు ఇందులో ఎక్కువగా ఉన్నాయ్. పోషక పదార్థములెన్నో ఉన్నాయ్. ఆరోగ్య శక్తులున్నాయ్.

### పోషకాలు

**100 గ్రా. పండ్లలో**

| | | |
|---|---|---|
| క్యాలరీలు | : | 60 |
| పిండి పదార్థాలు | : | 15.56 గ్రా. |
| కొవ్వులు | : | 0.23 గ్రా. |
| ప్రొటీన్లు | : | 0.72 గ్రా. |
| నీరు | : | 83.13 గ్రా. |
| విటమిన్ ఎ | : | 0.0 మైక్రో గ్రా. |
| నియాసిన్ | : | 0.26 మి.గ్రా. |
| పాంటోథెనిక్ ఆమ్లం | : | 0.16 మి.గ్రా. |
| విటమిన్ సి | : | 14.3 మి.గ్రా. |
| కాల్షియం | : | 19 మి.గ్రా. |
| ఐరన్ | : | 0.19 గ్రా. |
| మెగ్నీషియం | : | 15 మి.గ్రా. |
| ఫాస్ఫరస్ | : | 17 మి.గ్రా. |
| పొటాషియం | : | 79 మి.గ్రా. |
| సోడియం | : | 14 మి.గ్రా. |

ఈ పండ్ల గింజల్ని ఆయుర్వేద వైద్యంలో మధుమేహ నివారణకు ఎక్కువగా వాడతారు. క్లోమ గ్రంథుల నుంచి ఇన్సులిన్ స్రావాన్ని పెంచే గుణాలు కూడా గింజల్లో మెండుగా ఉన్నాయి. గింజల్ని ఎండబెట్టి పొడి చేసి టీస్పూను పొడిని మూడు నాలుగు సార్లు నీళ్ళలో కలిపి తాగడం వల్ల మూత్రంలో చక్కెర పోకుండా ఉంటుంది. ఈపొడి అతి దాహాన్ని తగ్గిస్తుంది. అతిమూత్రవ్యాధితో బాధపడేవారికి ఈ గింజలపొడి ఉదయం, సాయంత్రం ఒక గ్రాము పొడిని తినడం వల్ల ఈ సమస్య తగ్గుముఖం పడుతుంది. ఫైల్స్ వ్యాధి నియంత్రణకీ కాలేయ వ్యాధుల్ని అడ్డుకునేందుకూ కూడా ఈ పండ్లు దోహదపడతాయి. ఉదయాన్నే కాస్త ఉప్పుతోగానీ లేదా తేనెతోగాని కలిపి ఈ పండ్లను తింటే ఫైల్స్ వ్యాధి తగ్గుతుంది.

నేరేడు పండ్లలో సహజంగా ఉండే ఆమ్లాలు జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైమ్‌లను స్రవించేలా చేసి కాలేయం పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇవి రోజూ నాలుగు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాలేయ వ్యాధుల నివారణకు ఈ పండ్లనే వాడినట్లు చరకసంహిత ద్వారా తెలుస్తోంది. అతిసారం కలరా వ్యాధుల్ని ఈ పండు వెంటనే తగ్గిస్తుంది. నేరేడు గింజల పొడిని రోజూ 5 నుంచి 10గ్రా చొప్పున మజ్జిగతో పాటు తీసుకుంటే ఈ వ్యాధులు తగ్గుముఖం పడతాయి. ఈ పండ్ల గుజ్జు దీర్ఘకాలిక దగ్గు, అస్తమా వ్యాధుల్నీ తగ్గిస్తుంది. దంతాలు, చిగుళ్ల వ్యాధుల నివారణకు కూడా ఈ పండ్లు దోహదపడతాయి. జలుబునీ ఇతరత్రా ఇన్ఫెక్షన్లనీ నివారిస్తాయి. వృద్ధాప్యాన్నీ క్యాన్సర్ వ్యాధుల్నీ కూడా నియంత్రిస్తాయి. మొత్తంగా రోగనిరోధక శక్తిని పెంచుతూంటుంది. అందుకే నేరేడు శక్తిమంతమైన ఔషధఫలం! ●

*Compliments from*

**Sri Krishna Bhat**

**When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala**

**WOOD SIDE ANNEXE**

Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**

Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**

E.Car Street, Tirupathi. Ph : 2284464

# సమాజ సేవకు వయసు అడ్డురాదు!

## అహరహమూ నీతివంతమైన సమాజం కోసం తపిస్తున్న

# చిలుకూరు వేంకటేశ్వర్లు

**భ**గవంతుడు ఎవరిని ఏ వయసులో ఏవిధంగా మలుచుతాడో ఆయనకు తప్ప ఇతరులకు తెలియదు. సత్యం, ధర్మం, నిజాయితీలను మృగ్యం కానీయకుండా ఎనభై సంవత్సరాల వయసులో ఉన్న చిలుకూరు వెంకటేశ్వర్లు గారు 20 ఏండ్ల వయసువానివలె, భారత, రామాయణ, శ్రీరామ తత్వాల్నీ, వేదసారమగు ఆరు ఉపనిషత్తుల్నీ, వేమన, సుమతి ఆదిగాగల నీతిశతకాల్నీ, వాల్మీకి, వ్యాస మహర్షులు, నన్నయ్య, తిక్కన, ఎర్రన, కవిత్రయ చరిత్రల్నూ, శ్రీ మద్భాగవతాంధ్రకర్త బమ్మెర పోతన జీవిత చరిత్రల్నూ, సుందరమైన తెలుగులోనూ, సుస్పులభకరమైన ఆంగ్లంలోనూ వెలువరించడమే గాకుండా వెబ్‌సైటులో కూడా ఉంచుతూ, అందరికీ విశదమగునట్లు అనన్యకృషిని చేస్తున్నారు. ఆయనపై రామకృష్ణపరమహంస ప్రభావం బాగా ఉన్నది. ఆయన హృదయ ప్రతిష్ఠితుడై చేయిస్తున్నాడనే నా విశ్వాసం.

చిలుకూరి వారిది ఎంత సున్నితమైన మనస్సు అంటే – వారి స్వార్జితమైన యావదాస్తినీ భార్యాపిల్లలకు యిచ్చివేసినప్పటికినీ, మంచి మనసుగల వారి సంతానం, కొంత ఆస్తిని తండ్రి గారికి తిరిగి యిచ్చినందులకు సంబరమందిపోయారు. ఆ ఆస్తిలో కొంత ధనం విజయవాడలోని రామకృష్ణా మిషన్ వారికిచ్చి బీద విద్యార్థులకు వసతి గృహం ప్రారంభించేట్టు చేసారు. మిగతా ఆస్తుల్ని శ్రీరామకృష్ణ తపోవనం ట్రస్టు పేరుతో, ఈ ఐతిహాసిక విజ్ఞాన గ్రంథాలను ప్రచురిస్తూ, వెబ్‌సైటును నిర్వహిస్తూ, ఒరులకు సేవ చేయడమే తప్ప, ఎవరినుంచీ విరాళములను గ్రహించని ఔదార్యమూర్తి. ఆధ్యాత్మిక ధర్మప్రచారమునే ఔదల దాల్చిన ఈ మహనీయమూర్తి కార్యక్రమ సేవలను ఆయన మాటల్లోనే సంగ్రహంగా విందాం!

**మ**నకు స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్యాలయాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే సంప్రదాయబద్ధంగా సాగిపోతున్న విద్యాబోధనా విధానంపై గొడ్డలివేటు పడింది. పూర్వం ప్రాథమిక పాఠశాలల సంఖ్య తక్కువే అయినా దేశంలో ప్రాథమిక విద్య ఉండేది కాదంటే అది అసత్యమే అవుతుంది.

పూర్వం ప్రాథమిక విద్యను వీథిబళ్ళల్లో నిర్వహించేవాళ్లు. ఆ గ్రామంలోనే ఉంటున్న ఓ కుటుంబంవారో, రెండు కుటుంబాలవారో ఈ వ్యవస్థను నడిపేవారు. వీళ్ళు గృహస్థుల ఇంటి అరుగుల్నీ, వీథుల్నీ పాఠశాలలుగా మలచుకునేవారు. గ్రామంలో 5, 6 ఏళ్లున్న బాలబాలికలంతా వచ్చి ఈ వీథిబళ్ళల్లో చదువుకునేవారు. వీరిలో ధనవంతులని, బీదవారని తేడాలుండేవి కావు. కులమతాలకు అసలు చోటే ఉండేది కాదు. ఇక్కడి ఉపాధ్యాయులెవ్వరికీ జీతాలుండేవి కావు. గ్రామస్థులంతా ఎవరికి తోచింది వారు ఏడాదికోసారి ముట్టజెప్పేవారు. ఉపాధ్యాయులు కూడా దానికి పరమ సంతృప్తులై యావశ్శక్తినీ వినియోగించి విద్య నేర్పేవారు. అందువల్లనే బ్రతకలేక బడిపంతులన్న సామెత పుట్టి ఉంటుంది. వారి విద్యా విధాన మెట్లాంటిదంటే ఇక్కడి విద్యార్థులందరిదీ ఒక్కటే పాఠ్య ప్రణాళిక (సిలబస్), ముందుగా వేమన, సుమతీ శతకాలవంటి నీతి శతకాలన్నీ అయ్యవారు గొంతెత్తి శ్రావ్యంగా ఆలపిస్తూ ఉంటే, అదే బాణీలో విద్యార్థులంతా ఊరంతా వినిపించేట్లు తిరిగి చెప్పేవారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి అయ్యే లోపల ప్రతి విద్యార్థి కనీసం కొన్ని వందల పద్యాలు అర్థతాత్పర్యాలు చెప్తూ కంఠస్థం చేసేవాళ్ళు. ఈ నీతి పద్యాలతో పాటు ఎక్కాలు కూడా (టేబుల్స్) కంఠస్థం చేయించేవారు. ఎందువల్లనంటే గణితానికి ఇవే మూలం కాబట్టి. ఆ తర్వాత పలకలపైన అక్షరాలు వ్రాసి దిద్దించేవారు. ఈవిధంగా చదవడం, వ్రాయడం నేర్చుకున్నవారందరికీ పెద్దబాలశిక్ష చదివించేవారు. ఇది ఒక ఎన్‌సైక్లోపీడియా. ఇందులో లేని విషయం అంటూ ఉండదు. సైన్సు, భూగోళశాస్త్రంనుండి పంచాంగాల్లో ఉండే ప్రాథమిక విషయాలన్నీ ఉంటాయి. ఈ విధంగా ప్రాథమిక విద్య ముగిసే సమయానికి విద్యార్థులకు 8/9 సంవత్సరాలొచ్చేవి. వసతి ఉన్నవాళ్ళు ప్రక్క ఊళ్ళకు పంపి ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించే వాళ్ళు. అట్లా వసతి లేనివాళ్ళంతా ఆ గ్రామంలోనే కులవృత్తుల్లోనో, వ్యవసాయప్పనుల్లోనో స్థిరపడేవాళ్ళు. ఇదీ పూర్వకాలంలో ఉండే విద్యా వ్యవస్థ.



ప్రభుత్వం విద్యపై శ్రద్ధ చూపడం మొదలుపెట్టినప్పటి నుండి, విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందంజ వేశారు. దేశవిదేశాల్లో తమ ప్రతిభ చాటారు. భారతదేశానికి ఆధునిక విషయాల్లో కూడా గుర్తింపు తెచ్చారు. విద్యార్థులు తెచ్చిన ఈ గుర్తింపుకు తగిన ప్రతిఫలాన్ని వ్యక్తులు గాని, దేశంగాని లెక్కలు కట్టుకోవచ్చు. కానీ మనం కోల్పోయిన విలువల్ని లెక్కకట్టలేం.

ఇక్కడ ప్రభుత్వాన్ని గాని, వ్యక్తుల్ని గాని విమర్శించడం నా ఉద్దేశం కాదు. మనం పోగొట్టుకున్నవి, లెక్కలు కట్టలేని విలువలేమిటో ఎత్తి చూపడమే నా ఉద్దేశం. పైన ఉదహరించిన ప్రాచీన విద్యావిధానంలో నీతుల్ని తెలిపే విద్య నేర్పడం వలన ఏది తప్పో, ఏది ఒప్పో, ఏది ధర్మమో, ఏది అధర్మమోనన్న విచక్షణా జ్ఞానం కలిగేది. ఈ విధానాన్ని మరచిపోయి ఇప్పటికే 2, 3 తరాలు కావడంవల్ల పిల్లలకే కాదు తల్లిదండ్రులకు కూడా ఈ విలువ లేమిటో తెలియదు. దాంతో విలువతో కూడిన సమాజాన్ని కోల్పోయాం. జీవితం పూర్తిగా వ్యాపారమైపోయింది. మానవీయ విలువలు సంబంధాలు నశించాయి. ఇందువల్ల ముందు కుటుంబ వ్యవస్థ అనారోగ్యానికి గురి అయింది. దాంతో పాటు కుటుంబాల సమూహమైన సమాజమూ శాంతిని కోల్పోయింది. అంటే సమాజం సుఖశాంతులు లేనిదైనదన్నమాట. అటువంటి ఈ సమాజంలో నుండి రాజకీయ నాయకులు, డాక్టర్లు, ఏక్టర్లు, లాయర్లు, పరిపాలకులు, న్యాయవ్యవస్థ పుట్టి పెరుగుతున్నాయి. పుట్టింది మొదలు ఎవరి శక్తికి తగ్గట్లు వారు అవినీతిని, లంచగొండితనాన్ని, స్వార్థాన్ని, వ్యాపారంతో కూడుకున్న దైవభక్తిని పాలుపోసి పెంచి పోషిస్తున్నారు. ఈవిధంగా సమాజంలోని ప్రతి వ్యక్తి ఈ వ్యవస్థను అసహ్యించుకుంటూ అందులోనే శ్లేష్మంలో పడ్డ ఈగలాగా జీవిస్తు, బయటపడలేకపోతున్నాడు.

ఈ వ్యవస్థ ఇంకా బాల్యావస్థలోనే ఉన్నది. దీని అనారోగ్యం వయస్సు ఓ 60/70 సంవత్సరాలుండవచ్చేమో! దీన్ని తిరిగి దారిలో పెట్టాలంటే అసాధ్యమేంమీ కాదు. సుసాధ్యం చేసే ప్రయత్నం చెయ్యాలి. విద్యార్థి దశ నుండి ప్రారంభం కావాలి. ఈ కార్యక్రమాన్నంతా కార్యరూపంలోకి రావాలంటే ప్రభుత్వంపై ఆధారపడకుండా తల్లిదండ్రులే పూనుకోవాలి. ఈ భగీరథ ప్రయత్నంలో మా వంతుగా వేమన, సుమతీ, భర్తృహరి నీతిశతకాల్ని అర్థతాత్పర్య సహితంగా అచ్చువేసి 6వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసి చదివించడం, భగవద్గీతా సారాన్ని మాత్రం 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసి చదివించడం సముచితమైన కార్యక్రమమవుతుందనే నా అభిప్రాయం.

మన సంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టే గ్రంథాలన్నీ తెలుగు మాతృభాష రానివారిని కూడా విజ్ఞానవంతుల్ని చెయ్యతగినవి కావడం వలన, ఇంగ్లీషులోకి అనువదించి వెబ్‌సైట్‌లో ఉంచితే ఇంకా ఎక్కువ సేవ చేసినట్లవుతుందని భావించాను. ఈనాడు తెలుగువారు 'నాకు తెలుగు చదవడం రాదనో' లేక 'నా పిల్లలకు తెలుగు రాదనో' సగర్వంగా చెప్పుకోగలుగుతున్నారు. అటువంటి వారికి కూడా నా యీ ప్రయత్నం ఉపయోగపడవచ్చుననే తలంపును వెలిబుచ్చాను. సత్యాహిత్యపరంగా చిలుకూరి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం.

– చిలుకూరు వెంకటేశ్వర్లు

# గోవుమాలక్ష్మికి కోటి దండాలు!



## గోవు మహాలక్ష్మికి కోటి గోమయ పిడకలతో మహాయాగం!

'గో బ్రాహ్మణ హితాయిచ'

గోవును, బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణున్నీ దైవంగా, గురువుగా పూజించడం భారతీయ సంప్రదాయం. గోపంచితం, గోక్షీరం, గోమయం అన్నీ ఆరోగ్యప్రదాతలే. తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఆవుపాలు శ్రేష్ఠం. గోవును పూజించినా, ఉదయాన్నే లేవగానే గోవృష్ఠభాగం చూసినా కూడా పుణ్యమే. గోవును 'గోవుమాలక్ష్మి' అని లక్ష్మీస్వరూపంగా కొలుస్తారు. పాలసముద్రం నుండి కామధేనువుగా అవతరించింది గోవే. వశిష్ఠ మహర్షి ఆశ్రమాన్ని సంరక్షించింది గోవే! 'అమ్మ' తరువాతి ఆరాధ్యస్థానం గోవే' అందరిచే పూజలందుకునే గోమయంతో తయారైన పిడకలతో జరుగుతున్న యాగంపై వ్యాసం...

పశుజాతికి చెందిన ఆవును దైవంగా పూజించడం దేశంలోనే అనాదిగా వస్తోన్న సాంప్రదాయం. గోమయాన్ని కూడా పవిత్రంగా భావించడం అనాదిగా వస్తోన్న భారతీయుల సాంప్రదాయం. అంతటి పూజనీయమైన గోమయంతో తయారైన కోటి పిడకలతో భక్తులు యాగం కన్నులపండుగగా చేసారు.

గోమూత్రం, గోమయం...

గోసంబంధమైన వాటిలో దైవీకశక్తి మాత్రమే కాకుండా, శాస్త్రీయ విజ్ఞానపరంగా అనేక శక్తులున్నాయ్. ప్రతిఒక్కరూ సంప్రదాయబద్ధంగా, సనాతన విజ్ఞానంగా ఈ విషయం తెలుసుకోవాలని పండితులు చెబుతున్నారు. గోమాత స్వరూపం 33 కోట్ల దేవతలతో సమానం. అందుకే ఆవును కామధేనువుగా పిలుస్తారని పండితులు చెబుతారు. అంతటి మహత్తు కలిగిన ఆవుపిడకలతో యజ్ఞం చేయగా లభించే భస్మం ధరిస్తే మేలు జరుగుతుందనేది అనేకమంది భక్తుల విశ్వాసం.

దేశంలో నెలకొన్న అశాంతి, కరువుకాటలను రూపమాప డానికి యజ్ఞం ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. అందుకే మన దేశంలో తరతరాలుగా యజ్ఞయాగాదులు జరుగుతూనే ఉన్నాయి. యజ్ఞంలో ఉపయోగించే సామాగ్రి వాతావరణాన్ని పరిశుభ్రం చేసి, వర్షాలు కురవడానికి ఉపకరిస్తాయని చరిత్ర చెబుతోంది. ఇటువంటి యాగాలలో పాల్గొని... సర్వరోగాలు నాశనమై, నూతన శక్తి ఏర్పడి, ఐశ్వర్యం ఆరోగ్యం సిద్ధిస్తుందని ఒక నమ్మకం.

ఆధునిక నాగరికతకు అలవాటుపడిన నేటి తరానికి గోమాత ప్రత్యేకతను, భారతీయ సంప్రదాయాన్ని ఈ యాగం వారికి వివరిస్తుంది. శ్రీ శతకోటి సీతారామ నామస్మరణతో జరిగే ఈ యాగంలో గోమయంతో తయారైన కోటి పిడకలను ఉపయోగిస్తారు. ఈ యాగం లోకకల్యాణార్థం జరుగుతోంది. యజ్ఞం చేయడానికి అనువుగా ఆశ్రమం ఎదుట పెద్ద యాగశాలలను నిర్మించారు. దీని పొడవు, వెడల్పు, లోతు ఎటుచూసినా 11 అడుగులున్నది.





ఈ యాగంలో హంపి, పుష్పగిరి, కొప్పోలు, రాంపురం ప్రాంత పీఠాధిపతులు పాల్గొన్నారు. పిడకలను మెదక్ జిల్లాతో పాటు నాందేడ్,

(తరువాయి 20వ పేజీలో)



### లోకకల్యాణార్థం...

టేక్మాల్ మండంలోని వెల్పుగొండలో ఉన్న రామాలయంలో శ్రీరామునికి పూజలు చేస్తుండగా, నా మనస్సులో ఒక సంకల్పం కలిగింది. అదే శ్రీ శతకోటి శ్రీ సీతారామ నామస్మరణతో కూడిన కోటి ఆవుపిడకలతో యాగం చేస్తే, దేశంలో అశాంతి, కరువుకాటకాలు రూపుమాపవచ్చు. పరమేశ్వర ధ్యానంతో వాతావరణంలోని కాలుష్యాన్ని కడిగేయాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. రాబోయే తరాలకు శాంతిసౌభాగ్యాలు, మానవత్వం అందించాలనేదే నా దృఢసంకల్పం. ఈ యాగంలో ప్రతిరోజు 25 మంది పురోహితులు పాల్గొన్నారు. 108 మంది పురోహితులు 108 యజ్ఞగుండాలలో యాగం కొనసాగించారు.

– వెంకటస్వామి



# సంస్కృతి - నాగరికతలకు దూరమవుతున్నాం!!

**మదికుదురచేసి చల్లని మాట చెప్పి**
**కలత నెడలించి ధైర్యంబు కలుగజేసి**
**తల్లిదండ్రులను బోలి పెద్దలను బోలి**
**సదుపదేశంబు చేయు బుస్తకమొ నీకు!**

– ఎంత చక్కగా, ఏపుగా, నీతిరూపముగ శ్రీ వేంకటేశ్వర పార్వతీశ కవులు పై పద్యాన్ని చెప్పి, పుస్తక పఠనంపై బుధజనులకు ఆసక్తి కల్గించారో గమనించారా! అందుకే పెద్దలు మంచి పుస్తకం మంచి స్నేహితుడన్నారు. వేంకట పార్వతీశ కవులు పై పద్యంలో పుస్తక పఠానాన్నెంతో భావయుక్తంగా, సుస్సులభమైన శైలిలో చెబుతూ 'మనసును కలతపడనీయకుండా కుదుటపరుస్తుంది. చల్లని మాటలు చెబుతుంది. ధైర్యం కలుగచేస్తుంది. తల్లితండ్రుల వంటి పెద్దలు సదుపదేశం చేసినట్టు సన్మార్గ మార్గదర్శకమవుతుంది. ఇప్పుడా భాషితములు కలిగించే పెద్దలూ, పుస్తక పఠనమూ కొరవడినందుననే దేశములోని జనుల మధ్య అగాధమేర్పడింది. సంస్కృతిని మరచి, మనలకు మనమే ద్రోహం చేసుకుంటున్నాం. సంస్కృతిని అంటే అదో పెద్ద మాటంటున్నారు కొందరూ, నాగరికత అంటున్నారు కొందరు. నేడు గ్రామాలలో నాగరికత ప్రబలంగానే వ్యాపించింది. నాగరికతకూ, సంస్కృతికీ సూక్ష్మమైన తేడా ఉన్నది. సహజ ప్రవృత్తికి కోమలత్వమనే ముసుగు కప్పి నాగరికత అంటున్నారు. కట్టూబొట్టూ, కట్టుబాట్లను అటకకెక్కించారు. మనోవికారం, మనఃసంభదిత్వము లేని యాంత్రిక జీవనానికి అలవడ్డాం. ఏ వర్గం, ఏ మతం, ఏ కులం, ఏ ప్రాంతము యైనప్పటికినీ అహింసా, ఆత్మీయత, సహకారబుద్ధి, సౌజన్యతలనే హితైషమన్నారు. అందుకే సంస్కృతి మానవుని ఆత్మధర్మం; నాగరికత అన్నది దే(హ)శధర్మం. రెండింటి యందు కోమలత్వం మృగ్యమైతే మనిషిలో మృగత్వం పెరుగుతుంది. దానిని ఛేధించాలంటే మంచి పుస్తక పఠనంపై ఆసక్తి పెరగాలి. ఆ ఆసక్తి లోపించితే సంస్కృతి, నాగరికతలకు దూరమవుతున్నాం. ●



# ఆడది అబలే! స్వాతంత్ర్యం తెచ్చిన చేటే అబలల అభద్రతా భారతం!

## అత్యాచారాలు చేసేవారినీ తార్పుడుగాళ్ళనీ నడిరోడ్డుపై ఉరితీయాలి!

తమపై దాడులు జరగవని ఆడవారెవరూ ధీమాగా ఉండవలసిన రోజులు కావు! మహిళల పాలిట భయానక ఉగ్రవాదం ప్రేమికుల దినోత్సవమంటూ జంట జంట విహారాలూ, పెద్దల నెదిరించి చేసుకునే ప్రేమ పెళ్ళిళ్లు, కామంతో కళ్ళు కప్పిపోవడం ప్రియుల చేతుల్లో ఆసిడ్ దాడులూ, మగవాడిలో దాగివున్న మృగోన్మాదం, సామూహిక అత్యాచారం, భారతదేశంలో గత ఒక్క సంవత్సరంలోనే మహిళలపై అత్యాచారములు 2 లక్షల పదివేలుకు పైగా జరిగాయ్. కొవ్వెక్కిన మదమృగాల బారి నుంచీ ఆడకూతుళ్ళను రక్షించాలనే జాగృత జనవాహిని ప్రబలాలి. ఆడవారిని లోబరచుకునే మగటిమితగ్గాలి. ఈ విషయంగా ఇప్పటి చలనచిత్రసీమను బుల్లితెర వెలిబుస్తున్న అనైతిక భావాలను బహిర్గతం చేయాలి. వీలైతే బుల్లితెర ఆరాచకాలను, అపభ్రంశ కార్యాలనూ, అసంబద్ధ సీరియల్స్‌ను నిలిపివేయాలి. సినీమాల్లోని స్త్రీల కట్టుబొట్టూ, బొట్టు సాంప్రదాయలను కఠినంగా అమలుచేయాలి. విపరీత శృంగారం, ఒకరిపై ఒకరి దౌర్లుబాటుతనం పోవాలి. క్రమశిక్షణ లేనందుననే ఘోరాతిఘోరాలు జరుగుతున్నాయ్. ●




*(19వ పేజీ తరువాయి)*

హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు తీసుకువచ్చారు. యాగం కొనసాగే రోజులలో అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ జరిగింది. మెదక్ జిల్లా, నర్సాపూర్ మండలం రుస్తుంపేటలోని నరసింహపురంలో గల శ్రీ ఆత్మానంద ఆశ్రమంలో ఈ మహాయాగాన్ని నిర్వహించారు.


**సర్వేజనాః సుఖినోభవంతు!!!**

భారతీయులకు ఆరాధ్యమైన 'గోవు'ను జాతీయ పశువుగా నిర్ణయించవలసి వున్నది. వేల సంవత్సరాల నుంచీ రాజులు, చక్రవర్తులు, ఋషులు, మునులు, ధర్మ పీఠముల వారు, పీఠాధిశులు 'గోవు' పూజను చేసేవారు. గోక్షీరము లేని పూజ, క్రతువు యాగం పుణ్యతను సంతరించుకోలేదు. పూజలందు ఆవునేయినే దీప ప్రజ్వలనకు శ్రేష్ఠమని చెబుతారు. అందుకే సిద్దేశ్వర భారతి వంటి మహామహులు దీప ప్రజ్వలనం చేసేటప్పుడు కొవ్వొత్తిని ఉపయోగించవద్దంటారు. ఆవు నేయిలో తడుపబడిన ఒత్తికి అంతటి పవిత్రత ఉంది. గోమయంతో అలకపడిన ప్రదేశానికి కూడా అంత పవిత్రత ఉంది. వ్యవసాయ క్షేత్రాల్లో గోవులను కట్టేసేవారు. ఆ గోవు మలం మూత్రములతో తడిసిన వ్యవసాయక క్షేత్రంలో పంటల దిగుబడి బాగా ఉంటుంది. పంటలకు కీడు కలిగించే కీటకములు దరికి చేరేవి కావు. పురుగులమందు వేసి, రోగతుల్యమైన ధాన్యాలను, తదితర పంటరాశులను ఆహారంగా భుజించి, అనారోగ్యాన్ని కొనితెచ్చుకొనే ప్రమాదస్థితి తటస్థించేది కాదు.

విదేశీ శాస్త్రజ్ఞులు గోమయం, గోమూత్రముల్లో అనేక ఆటమిక్ శక్తులు, ఔషధ శక్తులున్నాయని వారు పరిశోధించి చెప్పిన తరువాత మనవాళ్ళు గ్రహించి ఔషధములను తయారుచేస్తున్నారు. నిజానికీ కామధేనువు అంశారూపమైన గోమాతను స్వతంత్ర భారతం జాతీయ జంతువుగా గుర్తించలేదు. వట్టి పాలివ్వని గోవులను లారీల్లో కబేళాలకు (వధ్య శాలలు) తరలించి చంపేస్తు న్నారు. గోమాంస భక్షకులు తిన్నంత తిని, విదేశాలకు ఎగుమతి చేసి ధనార్జన చేస్తున్నారు. పంచమాతల్లో ఒకటైన గోవును వధ చేయడం తప్పని, పాపమని హైందవులు, పదే పదే వినతులు చేస్తున్ననూ, పట్టించుకొనే నాధుల్లేరు. 'పులి'ని జాతీయ జంతువుగా ప్రకటించారు. పులి, పాము వంటి విష జంతువులను చంపడానికి అనుమతించని ఈ ప్రభుత్వం, నాయకులు గోవధనెలా అనుమతిస్తు న్నారు? పెద్ద పెద్ద పీఠాధిపతులు, హిందూ నాయకులు వారించలేని అసక్తులయ్యారు. ప్రభుత్వం ఇతరులకు భయపడి నిషేధించలేకపోతున్నదా? బక్రీద్ వచ్చినప్పుడు ఎన్నెన్ని జంతువులు చంపబడుతున్నాయ్. ఇటీవల ఓ మాంస దుకాణంలో గుట్టలు గుట్టలుగా గోమాంసం పడి ఉందట! కేరళలోని కబాళాలకు లారీల్లో గోవులను తరలిస్తున్నారు. ఈ పాపం పంచమాతృకలకు కూడా చుట్టుకొన్నది. గోవు, తల్లివంటి స్త్రీ, భూమాత, నదీమాత, ఆకాశం అన్నీ దారుణాలకు ఎర అవుతున్నాయి. భారత దేశంలో నీరు, గాలి, ఆకాశం, భూమి, ధర్మం, భ్రష్టుపడుతున్నాయ్ కాబట్టే, పంచ మాతృకలైన పంచభూతాల శాపగ్రస్థమై మనిషికి, కూడూ, గూడూ లేకుండడం, నాయకులు నరకకూపంలోకి త్రోయబడడం, గురువాక్కులు ఫలించకపోవమూ జరుగుతూంది. ●

### హోమంలో వాడే ప్రధాన వస్తువులు

- కోటి ఆవు పిడకలు
- సుమారుగా వంద డబ్బాల నెయ్యి (ఒక్కో డబ్బాలో 15 కిలోలు నెయ్యి ఉంటుంది)
- సమిధలుగా... మామిడి, మర్రి, మేడి, రావి, జువ్వి, మోదుగ మొదలైనవి.
- నవధాన్యాలు
- 109 రకాల సుగంధ ద్రవ్యాలు





# ప్రముఖాంధ్ర అంతరంగమెరింగిన విద్యా విదుషీమణి శమంతకమణి!

ప్రముఖాంధ్రాన ప్రముఖాంధ్ర పరితులనంద రిని చైతన్యపరిచే పత్రికాంధ్రగా అభివర్ణించ వచ్చును. ఆంధ్రప్రదేశాన్ని పాశ్చాత్య విషతుల్యమైన సంస్కృతి ఆవరిస్తున్న తరుణంలో భావదాస్యం, భాషా దాస్యం నుండి విముక్తులను చేయడానికి ఆశావహ దృక్పథంతో కంకణం కట్టుకున్న మహనీయుల మేధోశక్తినుండి ఉద్భవించిన ఉత్తమ పత్రికారాజమే **ప్రముఖాంధ్ర.** స్వదేశంలోను, విదేశాలలోని లక్షలాది తెలుగు ప్రజల గుండె గదులలో కొలువైన దివ్య నామం – ప్రముఖాంధ్ర. దేశభక్తి, దైవభక్తి, సంస్కృతీ పరిరక్షణ, ఆర్షధర్మాలు, విశాల ఉదార దృక్పథము ప్రోది చేసే వివిధ వ్యాసాలు, శీర్షికలు, ముచ్చట్లు, ఆంధ్రుల అంతర్నేత్రాన్ని తెరిపించుతాయి. శాస్త్రబద్ధంగా, చారిత్రక తార్కాణాలతో వెలువరించే వ్యాసాలు భావి పౌరులకు సత్యకరదీపికలే సుమా! తెలుగు వారందరూ 'మనోనిబ్బరంతో' సమస్యల సుడుగాలులలను ఎదుర్కొనడానికి కావలసిన ధీశక్తి. మన ప్రముఖాంధ్ర అందిస్తున్నదంటే అతిశయోక్తి కాదు. పుస్తక సమీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు, విజయమూర్తుల వీరగాథలు, సమకాలీన వ్యవస్థ తీరుతెన్నులు, మహిళా చైతన్యం, కుటుంబ వ్యవస్థల పరమార్థం, సమైక్యతను పెంపొందించే కవితాఝరి, నిమీలిత నేత్రాలతో ధ్యానం చేసుకోవాలనిపించే దేవతా మూర్తుల చిత్రాలు, ప్రామాణికత స్థాయిని ప్రతి పుటలోనూ నిక్షిప్తం చేయగల భాషాపటిమ, వ్యాపారవేత్తల దానగుణ వితరణలు, చలనచిత్ర ప్రపంచంలోని మహామహుల నిర్విరామ కృషి, వసుధైక కుటుంబాన్ని కాంక్షించి, వీక్షించాలనుకునే మానవతా మూర్తుల హృదయ నివేదనలు, అంతర్వాణి ప్రబోధమే అశరీరవాణి 'ఉవాచ'గా భావించి జాతిని నిర్దేశిస్తున్న నాయకుల మార్గదర్శకత్వం, నిర్మాణాత్మక ప్రశంస, వ్యవస్థ తీరుతెన్నులు మారాలని నిగూఢ హెచ్చరికలతో ఆర్ద్ర ప్రక్షాళన గావించుచున్న ప్రముఖాంధ్ర గూర్చి ఏమి చెప్పినా, 'తక్కువ' అవుతుంది. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడి అజరామజరంగా స్పందన కలిగిన ప్రతి తెలుగు ప్రాంగణంలో విద్యుత్తేజంగా ప్రజ్వరిల్లుతున్న పత్రిక – ప్రముఖాంధ్ర అని నిస్సందేహంగా చెప్పవచ్చును. వ్యక్తిగత గ్రంథాలయాలతో శాశ్వతంగా నిక్షిప్తం చేసుకొనవలసిన – అమూల్య సంపద – మనందరి **ప్రముఖాంధ్ర.**

భవిష్యత్తు గూర్చి, విలువల పరిరక్షణ గూర్చి, తెలుగు భాష ఔన్నత్యం గూర్చి, తపనపడే ప్రతి ఆంధ్రునికి – ఈ పత్రిక 'మానసికమైన ఓదార్పు'ను ఇస్తున్నది. ఆత్మీయత, ఆలంబన, తాదాత్మికత, ఉషస్సులు, యశస్సులు, ఉగాదులు, సంక్రాంతులు, తెలుగు వెలుగులు, ఆంధ్ర ప్రాకాలు, గణనాథుని దివ్యాశీస్సులు, దీపావళి జిలుగులు, సమైక్యాంధ్ర చర్చలు, పసిడి బాలల చిగురుటాశలు, నాట్యమయూరి పాద పద్మాల చిరుమువ్వల సవ్వడులు, గానగంధర్వుల నిత్య సంకీర్తనామృతధారలు, నటనాభినయంతో జాతిని జాగృతపరుస్తున్న నాటక రంగ శ్రేష్ఠులు, ప్రస్తుత తరానికి తెలియని గత కాలపు వైభవ ప్రశస్తి, నిబిడీకృతమైన విశేష పత్రిక – అఖిల ఆంధ్రలోకానికే నిత్య చైతన్యదీప్తి మనందరి 'ప్రముఖాంధ్ర'! విశ్వ మానవ కళ్యాణానికై కుటుంబం యావత్తూ 'సాహితీ' సేవకై అంకితం కావడం – ఎవరి తరము? శ్రీ గోటేటి శ్రీరామారావు గారి కుటుంబం సంపూర్ణంగా కర్తవ్య నిర్వహణకు కంకణం కట్టుకున్నది. ఆ ఉదాత్త కుటుంబానికి ముకుళిత హస్తాలతో 'నమస్కారం' తప్ప నేనేమివ్వగలను? వ్యాపార దృష్టి కాక, సభ్యులకు మాత్రమే పత్రికను అందిస్తున్న నిష్కామ సాహితీ యుగకర్తకు – ఆయురారోగ్యాలు ప్రసాదించమని కలియుగ దైవాన్ని ప్రార్థిస్తున్నాము.

**– డాక్టరు (శ్రీమతి) అక్కరాజు శమంతకమణి** ఎం.ఎ., తిరుపతి.
సెల్ నెం. 9490045697

**ఆకలేస్తే అన్నం పెడతా ఊం అంటే ఊకలు పెడతా**
**కథలు చెబితే కాఫీ యిస్తా తెలుగు సెబితే తెలుగు తల్లికి దండం పెడతా!**

– అని నేను మలేషియా వెళ్ళినప్పుడు తెలుగుదనం కల ఓ అభిమాన విదుషీమణి స్మృతికి వచ్చీరాని గీతాన్ని చెబుతూ, నా పుట్టినరోజుకు కొలాలంపూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఇంటి నుంచి ఉపహారం చేసుకుని వచ్చినామెకు కృతజ్ఞత చెప్పాను. అలాటి సంఘటనమే ఫిబ్రవరి 6న పతీ సమేతంగా అన్నం, కూరగాయలు, పచ్చళ్ళు, పెరుగుతో శమంతకమణి రావడం – నా ఆనందాన్ని ఉవ్వెత్తున ఎగిసింపచేసింది. 'శ్రీశ్రీ' చెప్పిన **ఆనందం అర్ణవమైతే – అనురాగం అంబరమైతే** – గేయం జ్ఞాపకం వచ్చింది. అప్పటికే నేను, మా రెండవ అబ్బాయితో కలిసి భోజనం చేసి ఉన్నాను. కనీసం మజ్జిగైనా తాగండి అంటూ ఆ పెరుగును మజ్జిగగాచేసి రెండు గ్లాసులలోనూ పోసి ఇద్దరికి యిచ్చారు.


పదం, 'పాదం' వీటితో 'తెలుగు' ఎంతటి సంస్కృతి నేర్పింది! జిహ్వకు రుచియైన 'పదము'లతో సంగీతాన్ని పండించింది. పదరవళి 'పాదము'ల నంటి నర్తనం చేయించింది. హృద్యమైన పద్యాన్ని పుట్టించి, ఒక్కొక్క పంక్తికి (వరుస అని కూడా అనకండి) పద్య 'పాదము' అని చెప్పింది. రెండు పాదాల్లో చెప్పినదాన్ని 'ద్విపద' అనమన్నది. నాలుగు పాదాలతో కూర్చిన పదాలను 'పద్యము'లన్నది. ఈ పద్యము అన్నది తెలుగు భాషకే స్వంతమైంది. అనేక పాదములతో రసరంజితంగా కూర్చబడిన దాన్ని 'గీతము' అని దాన్ని పదజాణుత కలదాన్ని 'జావళి' అని చెప్పింది. అందరికీ తేలికయిన మాటలతో తేటతెల్లంగా, జనపదాల మోహనకరంగా చెప్పిన అక్షఅరాశిని జానపద జావళులన్నది.

అందమైన, లలితమైన, అర్థవంతమైన, సుకుమార శ్రావ్యమైన, వీనులకు విందైన, మనసు నుంచీ నాభి వరకూ మమేకమవుతూ, తన్మయపరిచేది భగవన్నుతి గల భక్తిగీతమైనా 'పదమే' అయింది, తనువును పులకింపచేసే ప్రేమగీతమయింది. వేదాంత పరమార్థతతో భక్తి పదాలను వ్రాస్తూ పాడుతూండే వాగ్గేయకారులను చేసిన పదాలెన్నో వారిని దాస భక్తితో తరింపచేసి, దైవం జవజీవ పదాలు, పదధారులను తనలో ఐక్యం చేసుకుని ముక్తి ప్రసాదించిన ఘనత తెలుగుదేనన్న మాట అతిశయోక్తి కాదు. నీ పాదము దివ్యపాదము, పదములెచాలు రామా! నీ పదధూళుల పదివేలు అని తన భక్తి భావమును ప్రకటితము చేయడమే గాకుండా, నీ పదసన్నిధి నా పాలిట పెన్నిది' అంటూ పారవశ్యమొందుతాడో వాగ్గేయకారుడు.

'పదం' ఒక్కటే, కానీ అది తెలుగు భాషలో ఎన్ని అర్థ అవతారముల నెత్తిందో అనూహ్యం. వాక్యమును పదముగా, పద సంపుటిగా చెప్పుకోవచ్చు. భగవంతుని పాదము, పాట, పుడమి, బాణము, ప్రయత్నం ఇలా ఎన్నైనా చెప్పుకోవచ్చు. కానీ భగవంతుణ్ణి కొలిచేదే 'పదము'గ వన్నెకెక్కింది. పదమును పాదమనే అర్థంగా గ్రహించినప్పుడు, అడుగు, అంఘ్రి, గుత్తిక, చెట్టు, చరణంగా ఎన్నో చెప్పుకోవచ్చు. పదాలతో భక్తి, శృంగార కావ్యాలు వెలశాయి. అచ్చ తెనుగుపదాల సంకీర్తనము లుద్భవించాయ్. పూర్వం, దేవదాసీలు గుడులూ, గోపురాలూ, రాజులు, చక్రవర్తుల




సమక్షంలోనూ దైవభక్తిపరమైన సంకీర్తనములతో, నృత్యములు చేసేవారు. వాటిని వారు దైవ దత్తములుగానే భావించి, తనువు మరిచి నృత్యం చేసేవారు. భక్తుడు, భగవంతుడు, రాజు, పేద – అందర్నీ ఆ 'పదము'లు సంతృప్తిపరచేవి. క్షేత్రయ్య, రామదాసు, నారాయణతీర్థులు, అన్నమయ, కృష్ణమయ, సంగీత వాగ్గేయకత్రయమైన త్యాగరాజు, శ్యామశాస్త్రులు, దీక్షితులు, ఎందరో యోగులు, వేమనాది తత్త్వయోగులు ఈ పదాల సృజనంతోనే తన్మయులవుతూ, తన్మయులను కావించారు. సామవేదసార మంతా పదముల సరిగమ పదనిస అన్న ఆరోహణ, అవరోహణములతో సుస్వర బద్ధంగా సాగింది. ఈనాటి విశ్వవిఖ్యాత కూచిపూడి నృత్యం పదసారభ సారమే! ఈ పదాలను గుప్పించి గుభాళింపచేసింది తెలుగే. పదాలకు వెలుగు పుంజములు పోసింది తెలుగే అని గ్రహిద్దాం. అందరూ తెలుగును నేర్చుకుని మనసున వెలుగు నింపుకుందాం.



# చందమామ - మామ - బాలల నేస్తం కొడవటిగంటి

**తెలుగువారు గర్వించదగ్గ రచయిత కొడవటిగంటి కుటుంబరావు 28 అక్టోబర్ 1909న గుంటూరు జిల్లా తెనాలిలోని మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. 'చందమామ' పత్రికను చందమామగా తీర్చిదిద్దిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యుడు.**

అదిగదిగో గగనసీమ
అందందమైన 'చందమామ' అదిగోనోయి!

– అన్న అనుభూతిని కలుగచేసిన 'చందమామ' చెన్న పట్నంలోనే పుట్టింది. వెనుక బలంగా చక్రపాణి, నాగిరెడ్డిలే పైకి ప్రకటితమైనా, వెనుక వెన్నెముక వంటి బలంగా ఉన్నవాడు కొడవటి కుటుంబరావు. నిజానికాయన అభ్యుదయ రచయిత. పైగా పదమటి సాహిత్యంలో ప్రావీణ్యం సంపాదించినవాడు. పదమూడేళ్ళ వయసులోనే పద్యాలూ, అభ్యుదయ భావాలకు కట్టుబడి రచనలు చేస్తూ నాస్తికత్వాన్ని నరనరాల్లోనూ ప్రహింపచేసుకున్నాడు. 1931 సం॥ములో వరంగల్‌లో ఉండి, పిల్లలకు పాఠాలు (ప్రైవేట్లు అంటే బాగా తెలుస్తుం దేమో) చెప్పిన కారణమో ఏమో జీవితంలో ఎక్కువ భాగం, చివరి శ్వాస వరకూ, తన ఊపిరిని చందమామకే దత్తం చేసారు. యాభై ఏళ్ళలో తన జీవితంలో పన్నెండు వేల పేజీలకు పైగా రచనలు చేసారు. ఆ కాలంలో తాను ప్రారంభించిన రచన ఎన్ని పుటలొచ్చినా, ఆత్మతృప్తినివ్వకపోతే చింపేసేవారని ఆయన్నెరింగిన సన్నిహితులు చెప్పేవారు. సమ కాలీన మానవజీవితాన్ని పరిశోధించి, పరిశ్రమించి, సుసంపన్నంగా తీర్చిదిద్దే విధానాన్నే లక్ష్యంగా పెట్టుకున్నారు. పైగా ఆయన హేతు వాది. తెనాలివాడు. తెనాలి రచయితలు పెక్కుమంది అభ్యుదయ రచయితలే! చక్రపాణి, ధనికొండ ప్రభృతులు ఆయన సహ వాసులు. వారితో పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి, పిల్లలమర్రి సాంబశివరావు కలుపుకుని 'యువ' పత్రికను ప్రారంభించారు. ఆంధ్రపత్రిక వారపత్రిక సంపాదకునిగా పనిచేశారు. 1929లో ఆయనకు పదకొండేండ్ల పద్మావతితో వివాహం జరిగింది. 1939 సం॥లో ఆమె చనిపోయింది. రెండవ పెళ్ళి చేసుకున్నారు. విధియేమో తెలియదు. పెళ్ళయిన రెండు నెలలకే ఆమె చనిపోయింది. 1945 సం॥ములో కొమ్మూరి వెంకట్రామయ్య గారి కుమార్తె వరూధినితో వివాహం జరిగింది. గుండెల్లో ఏ దుఃఖము దాగివున్నా, పెదవులపై చిరునగవును చిందిస్తూనే ఉండేవారు.

తెనాలిలో కొడవటిగంటి పాఠశాల చదువు 1925 వరకు సాగింది. పిన్నవయసులోనే 1914లో తండ్రి, 1920లో తల్లి మరణించడంతో మేనమామ వద్ద పెరిగాడు. కవి, రచయిత అయిన అన్నయ్య వెంకటసుబ్బయ్య ద్వారా సాహితీ రంగప్రవేశం చేసారు. 1927 వరకు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడియేట్ 1927–29 కాలంలో మహారాజు కళాశాల, విజయనగరంలో బియ్యే ఫిజిక్స్ చదువుతూ రచనా వ్యాసంగాన్ని మొదలుపెట్టాడు. బియ్యే చివరికి వచ్చేసరికి ఆయన నాస్తికునిగా మారిపోయాడు.

1929లో కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో చేరాడు. 1930లో తొలి రచన సినిమా ఓరియంట్ వీక్లీలోనూ, మొదటి కథ 'ప్రాణాధికం' గృహలక్ష్మి మాసపత్రికలో ప్రచురితమైంది. 1940–42 మధ్య కాలంలో ఆంధ్రపత్రికలో పనిచేసాడు. ఆ కాలంలో జరుక్‌శాస్త్రి (జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి) ఆయనకు సహద్యోగి. 1942లో నాలుగు నెలల పాటు ఒక మెటలు కర్మాగారంలో పనిచేసాడు. 1942 జూలై నుండి 1943 జనవరి మధ్య సిమ్లాలో జాతీయ యుద్ధ ప్రచారక సమితిలో కాపీరైటర్‌గా పనిచేసాడు. 1944లో ఒరిస్సా, జైపూర్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మెటల్ అండ్ స్టీల్‌లో ఆర్నెల్లపాటు ఫోర్మన్‌గా పనిచేసాడు. 1948లో మూణ్ణెల్లపాటు బొంబాయి ఎయిర్ ఇండియా కార్యాలయంలో ఎకౌంట్స్ క్లర్కుగా పనిచేసాడు. 1948లో ఆంధ్రపత్రిక దినపత్రికలో 1950–51లో వారపత్రికలో సంపాదకత్వం. అదే సంవత్సరం కినిమా వారపత్రిక సంపాదకత్వం నిర్వహించారు. 1952, జనవరి 1 నుండి చనిపోయే వరకూ 'చందమామ'లో పని చేసి ఆ పత్రిక అత్యున్నత స్థితికి రావటానికి ఎంతో కృషి చేసిన చందమామ.

పున్నమి చంద్రునికి కూడా లేని అందం అక్కడే ఉండేది. 'చందమామ'ను చూపుతూ చంకన పిల్లాడిని పెట్టుకుని, వేడిబువ్వను పెడుతూ ఆ కథలనే కథలుగా చెప్పేది. 'చందమామ'ను చూస్తేనేగాని పిల్లలు ఊరడిల్లరని నాగిరెడ్డి గ్రహించాడు. ఆయనిదీ, చక్రపాణిదీ పిల్లల హృదయం వంటి హృదయం. కౌసల్యా దేవి శ్రీరాముడికి చంద్రుణ్ణి చూపిస్తూ, పాలబువ్వ తినిపించేదట.

పిల్లలకు పాలబువ్వ తినిపించేట్టుగా 'చందమామ'ను కథలూ, కబుర్లూ, చిట్కాలూ, చిత్రాలతో నెలనెలా వెన్నెల చిలుకుగా పంపేవారు. చందమామ రావడం ఒక్కరోజు ఆలస్యమైనా, పిల్లలు బుంగమూతి పెట్టి భోజనం చేసేవారు కాదు, బడికి కూడా వెళ్ళేవారు కాదు.

భారత, భాగవత, రామాయణ గాథలు, భర్తృహరి నీతిగాధలు, కాశీ మజిలీ కథలు, ఈసప్ కథలు ఒక్కటేంటి సమస్తమూ పిల్లా జెల్లా అమ్మా నాన్నా, తాతా, బామ్మా అమ్మమ్మా – ఇలా ఇంటిల్లిపాదినీ మురిపించే పత్రిక 'చందమామ' ఒక్కటే. దేశంలో మాట్లాడే వివిధ భాషల వారందరికీ, పలు భాషల్లో విందు చేసిన పత్రిక అదే! 'చందమామ'ను బోలు అనేక పిల్లల పత్రికలు వచ్చినా, 'చందమామ'ను అందుకోలేకపోయాయి అంటే అది నాగిరెడ్డి, చక్రపాణిల ఘనతే. వెనుక పిల్లల వాఙ్మయమునకు చెందిన రచయితలు. గాకుంటే కొడవటిగంటి కుటుంబరావు, దాసరి సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, బాలశౌరిరెడ్డి (హిందీ చందమామ) వంటి రచయితలు కూడా పిల్లల రచయితలుగా మారిపోయారు. వడ్డాది పాపయ్య, చిత్ర వంటివారి కథానుగత బొమ్మలు వాళ్ళనూ పిల్లల్ని చేసాయ్. ఇంత ఎందుకు ఈ 'చందమామ'కు అలాటి 'చందమామ' సాటి రాలేదు.

భూమికి ఆ 'చందమామ' ఎన్ని యోజనాల ఎత్తు ఉందో తెలియదు కానీ, ఈ 'చందమామ' భవనాలు ఆ చందమామ అంత ఎత్తుకు ఎదిగిపోయాయి. ఇంక లోపలి ముద్రణాయంత్రాలు యెంత యెత్తుగా ఉండేవో – నావద్ద కొలతలు లేవు. వాటి వద్దకు వెళ్ళి చూస్తే ఓ ఖగోళ పరిశోధనశాల 'నాసా' గుర్తుకు వచ్చేది.

'చందమామ' అంతగా పిల్లలనూ, పెద్దలనూ రంజింపచేయడానికి కొ.కు కొడవటిగంటి కుటుంబరావు ప్రధాన కృషీ ఒక కారణం. ●


# అమృతతుల్యమైన మాటలు ఉలకవు, పలకవు!

## ధర్మసాధన కాద్యమగు వంశ తరాలను మరిచిపోతున్నాం!

కంచి పరమాచార్యను సందర్శించినప్పుడు మీరు 'గోటేటి' వారా? అని అడిగారు. వెంటనే ఉండి డాక్టరు గోటేటి సూర్యనారాయణ ఏమవుతారన అడిగారు. చిన్న తాతగారి అబ్బాయి యని చెప్పాను. ఆయనెప్పుడూ పరమాచార్య పుట్టిన రోజుకు కొత్త ఖద్దరు వస్త్రాన్ని కాషాయ రంగు వేయించి తీసుకువెళ్ళి యిచ్చేవారు. ఆయన అదే కట్టేవారు. ఆయనకు 'గోటేటి' కుటుంబంపై, అపారమైన ప్రేమ.

పరమాచార్యను జ్ఞాపకంగా చేసుకుంటూ ఆయన ప్రియ పలుకులు మననం చేస్తున్నాను. మీ 'గోటేటి' వంశం బాగా పెరిగి, పెద్దయిపోతుంది. మంచి వచ్చినా, చెడువచ్చినా కష్టమే అవుతుంది. మూడు రాత్రుళ్ళు వాళ్ళుగానూ పది రాత్రిళ్ళు పక్షిణీదారులుగా విభజించుకోండి అన్న మాటలు స్ఫురణకు వచ్చాయ్. విడిపొమ్మని సలహా యిచ్చారన్నట్టు చెప్పారు. మీరు 'భారద్వాజస' గోత్రం వారు కదా యని అక్కడున్న ఒకరన్నారు. గోత్రము పెరిగిపోతుంది. మీ గోత్రం ఋషులు తెలుసా? మీ తాత, ముత్తాతల పేర్లెరుగుదురా? అని అడిగాడు. వంశవృక్షాలు మూలం తెలుసుకోండి అనిన తరువాత నాకు జ్ఞానోదయమైనా మరిచిపోయాను. ఆమధ్య 'ఈనాడు' పత్రికలో భద్రాచలం వాస్తవ్యులు శ్రీధిరాల వెంకటచారి గారు వ్రాసిన వ్యాసం చూచాక, మా అన్నయ్యగారి అబ్బాయి చి॥ సత్యనారాయణరావు తయారుచేసి పంపిన మా కుటుంబీకుల వంశవృక్షం తెలియచేస్తున్నాను. ఇది మాకోసమే కాదు, మావంటి తెలుగు వారందరూ తెలుసుకోవాలని నా కోరిక. తెలుగువారికి ఇంటి పేరులుంటాయి కాబట్టి, తెలుసుకోవడం అవసరం.

### గోటేటి వారి వంశవృక్షము




*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"



# 'సాంస్కృతిక శిఖరం' - చిత్రపు రామకృష్ణ శేషగిరిరావు

'కళలు' సమాజపరమైన వ్యత్యాసాలకు అతీతంగా మానసిక చైతన్యాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయి. 'పువ్వు పుట్టగానే పరిమళించింది' అన్న చందాన, మన చిత్రపు రామకృష్ణ శేషగిరిరావుకి చిన్నతనమునుండే నాటకాలు, నటన, నాట్యం, సంగీతంపై అభిరుచి కలిగింది. లవకుశలోని రామాయణగానంలా సక్కుబాయిలోని పాటను గానం చేశారు. అభినయించి చూపి అందరిని అబ్బురపరిచారు. స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి సంగీత విభావరికి మచిలీపట్నంలో చిన్న వయస్సులోనే సారథ్యం వహించారు. పాఠశాలలో కళాశాలల్లో చదువుతూ, 'నటన' పట్ల ప్రత్యేక దృష్టిని అలవర్చుకున్నారు. ఎస్.వి. ఆర్ట్స్ కళాశాలలో చదువుతూ, మంచం మీద మనిషి, ముష్టి యుద్ధం, వాపసు, గుండెలు మార్చబడును... నేటి ప్రజా స్వామ్యం, అన్నదమ్ముల బంధం, సతీ సక్కుబాయి... మొదలగు నాటకాలలో నటించి కళాతపస్వి శ్రీ కె.విశ్వనాథ్ గారిచేత ప్రశంసలు అందుకున్నారు. తిరుపతి ఫిల్మ్ సొసైటీలో పాలక వర్గ సభ్యునిగా చేరి, వైస్ ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి హోదాలలో విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలను రూపకల్పన చేసి దిగ్విజయం చేశారు. మనోజ్ఞ కళార్చన, మంజుల ఘంటసాల గానార్చన, శ్రీ విశ్వనాథ్ గారు దర్శకత్వం వహించిన చిత్రాల పొదలలో నుండి దొరుకునా ఇటువంటి సేవ, సంక్రాంతి సంబరాలు, నాట్య ప్రదర్శనలు, బాలగానగంధర్వులచే ప్రతిష్ఠాత్మకంగా సంగీత విభావరులు నిర్వహించారు. శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారిచే శృతిలయ, ఆర్ట్స్ అకాడమీ ద్వారా "సాంస్కృతిక శిఖర" బిరుదును సంపాదించుకున్నారు. డిసెంబరు 2012లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో మంత్రి శ్రీమతి గల్లా అరుణకుమారి గారిచే ప్రత్యేక సత్కారాన్ని పొందారు. నిబద్ధంగా, విలువలతో కూడిన కళాత్మక కార్యక్రమాల ద్వారా సమాజంలో వినూత్న సంస్కరణలు జరగాలన్నదే వీరి ఆశయం. ప్రాచీనతత్వాన్ని, ఆధునికతన మేళవించి, ఉత్తమ కళా ప్రదర్శకులు నిర్వహించాలని ఈ కళారాధకుని అభిమతం. స్వతహాగా వుండే నటన వలన విశ్వవిద్యాలయ స్థాయిలో బహుమతులు అందుకున్నారు. మూకాభినయం, మిమిక్రీ చేయగల కళాప్రియులు. ఉత్తమ సినిమాల ప్రదర్శన, డాక్యుమెంటరీ ఫిల్మ్ ఉత్సవాలు వీరి భవిష్యత్ ప్రణాళికలు. కళాకారులను ఆదరించడం, కళాత్మక కార్యక్రమాలు నిర్వహించడం, కళారాధకులను ప్రోత్సహించడం వీరి జీవనశైలిలోని ఒక ప్రత్యేకత. సంస్కృతి పరిరక్షణకు కళలు తోడ్పడుతాయని వీరి ప్రగాఢ నమ్మకం.



నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలో శేష'గిరి'ని సన్మానిస్తున్న మంత్రి గల్లా అరుణ కుమారి

శ్రీ ఘంటసాల వేంకటేశ్వరావు గారిమీద భక్తితో ఇతర సంస్థలతో కలిసి ప్రముఖుల సహకారంతో, ఘంటసాల 'విగ్రహ' ప్రతిష్ఠాపన తమిళనాడు తెలుగు గవర్నరు శ్రీ రోశయ్య గారి చేతుల మీదుగా జరిపించి ఆనాటి నుంచి నేటివరకు ప్రతినిత్యం విగ్రహానికి పూల మాలాభిషేకం చేయించుచున్న అచంచల కళాభిమాని. ఉచిత నేత్ర శిబిరాలు, బాలలకు ఫిల్మ్‌మేకింగ్ వర్కు షాపు, అంధత్వం ఎవరికి? అనే డాక్యుమెంటరీ నిర్మాణంలో, స్వర్గీయ యు.వి.యస్.ఆర్. ఆంజనేయులు గారికి సహకరించారు. తిరుపతి లోని మహామహుల విగ్రహాలన్నింటికి గౌరవించే సంస్కర్తల సంస్మరణ దినాన్ని ఇరు వర్గాల కతీతంగా నిర్వహించారు. **బ్రాహ్మణుడు సంఘ హితైషి, సమాజమా! సహ జీవనం అలవరచుకో! ఏదీ నీ దారి? అనే సంచలన కార్యక్రమాన్ని రూప కల్పన చేసి, మేధావుల ప్రశంసలు అందు కున్నారు.** తుర్లపాటి కుటుంబరావుగారు పాల్గొని ప్రత్యేక ప్రశంసలు అందించారు. బ్రహ్మజ్ఞానాన్ని ఔపోసన పట్టి 'మానవసేవే మాధవసేవ'గా చేస్తూ, ఎన్నో వర్గాలూ, ఎన్నో రాజకీయ శాఖలున్న తిరుపతి మహా పట్ట ణంలో తనకంటూ ఒక ఉన్నత ప్రత్యేకస్థానం కల్పించుకున్న యీ రామకృష్ణ శేషగిరి, శేషుని గిరి వరకూ ఎదిగి ఒదిగే స్థాయిని పెంచుకున్న వ్యక్తియని చెప్పినా అత్యుక్తి కానేరదు. అంతటి మహాపట్టణంలో **తిరుపతి బ్రాహ్మణ సంఘాన్ని** ఒక్క తాటిపై నడిపిస్తూ ఉత్కృష్ట స్థాయి కల్పించారంటే శేషగిరిరావు యొక్క అనిరితమైన కృషీ, 'సేవ' అహరహ నియమములను పాటించే ధీరత ఆయనలో ఉన్నాయ్ గనుకనే అన్ని వర్గాల చేయూతనొంద కలుగుతున్నారు. ప్రకృతి ఏ ఋతువుకు తగ్గట్టు ఆ ఋతువుల ఫలదాయని అయినట్టు–ఆయన స్వయం వరాలనూ, సామూహిక వ్రతాలనూ, కార్తీక సమారాధనలనూ, సామూహిక షష్టాబ్ది దంపతుల పండుగలనూ, ఫిలిమ్ సొసైటీ, ఇతర కార్యక్రమాలను తలకెత్తుకుంటూ శిరోభారం అనిపించని సేవా శిఖరం శేషగిరిరావుకు మా శుభాశీస్సులు. అగ్రకులమనీ, దళితులనే వ్యత్యాసం సృష్టించిన క్లిష్టయుగంలో బ్రాహ్మణులే నలిగిపోతున్నారని అన్నారు. కానీ తిరుపతి బ్రాహ్మణ సంఘానికి సంఘానికి అన్ని సమాజాలు హితులే! – అంటే శేషగిరి కృషే! అంబేత్కర్ లాంటి అభ్యుదయవాది, రాజ్యాంగ రచనాకర్త బ్రాహ్మణులను నిందించలేదు. ●


**Statement about ownership and other particulars about Newspaper "PRAMUKHANDRA" Chennai - 600 004.**

**FORM IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Chennai |
| 2. Periodicity of its Publication | : | Monthly |
| 3. Printer's Name | : | **G.V. RAO** |
| Nationality | : | Indian |
| Address | : | Printed at **Goteti Graphics** 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 4. Publisher's Name | : | **G.V. RAO** |
| Nationality | : | Indian |
| Address | : | 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 5. Editor's Name | : | **G.S. RAMARAO** |
| Nationality | : | Indian |
| Address | : | 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |
| 6. Name & Address of individuals who own the Newspaper and Partners | : | **GV RAO** 64, Thambaiah Reddy Road, West Mambalam, Chennai - 600 033. |

I, **G.V. RAO** hereby declare the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 28-2-2013 **(Sd.,) GV RAO**

Chennai - 600 033. PUBLISHER



SOUTHERN TRAVELS ™

happy holidaying...

SOUTHERN TRAVELS PVT.LTD.

(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970

18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.

Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466

Fax : 011-2875 7308, 4250 2090

e-mail : info@southerntravels.in

Winners of National Award as "The Best Domestic Tour Operator" 2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India

Book online through www.southerntravels.com

Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets

Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027

Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565

Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN

ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ

HOTEL SOUTHERN ™ style. comfort. enjoy.

ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.

Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport

## అసమాన అక్షరతపస్వి
# ఆచార్య ఏలూరు శివారెడ్డి
### పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు

మనోగత భావాలను, కంఠస్వరం ద్వారా ఎదుటి వ్యక్తికి, అభివ్యక్తం చేయకలిగేదే 'భాష' మానవ జన్మను ప్రసాదించిన భగవంతుడే 'భాష'ను పుట్టించాడు.

'భాష్' అనే ధాతువు నుంచి 'భాష' అనే పదము ఉత్పన్నమైంది.




మానవ జాతినే పరిణితి చెందిన జాతిగా, మార్చగలిగింది భాష. నిజానికి, తన ఎదలో నిక్షిప్తమైన భావ జాలాన్ని, వ్యక్తీకరించడానికి, ప్రతీ జీవి చేసే ప్రయత్నం ధ్వని. అయితే ఈ ధ్వని నుంచి, అర్థవంత మైన వ్యవస్థారూపాన్ని, సాధించి, సఫలీకృతుడైనవాడు, మొట్టమొదటిసారిగ మానవుడనే చెప్పాలి. ఆ కారణంగానే యితర జీవులలోకెల్లా, మానవుడే ఉన్నతుడుగా, మేధావిగా, గుర్తింపు పొందటం జరిగింది. 'నిజానికి 'భాష'కు నిర్వచనం యివ్వడం మామూలు విషయం గాదు.

వేదజనితమైన తెలుగు భాషకు బీజాక్షర సంపుటి కలదు.

విశ్వనాధ వారు చెప్పినట్టు ఒక్క సంగీతం వింటూన్నట్టుగా ఉండే సుస్వరభాష తెలుగు. తెలుగు 'భాష' అనేది, అనంతమైన వాక్యాల సమూహం భావజాలాన్ని బహిర్గతపరచడంలో మనిషి రూపొందించు కున్నదే భాష.

ప్రజలు మాట్లాడుకునే తీరునే 'భాష' అని ఒకాయన అంటే 'మాఘుడు' అనే కవివర్యుడు భాష గురించి సంస్కృతంలో

**"వర్ణైః కతిపయైరేవ గ్రధి తస్య స్వరైరివ**
**అనంతా వాఙ్మయస్యాహో గేయ స్యేవ విచిత్రతా॥**

సంగీత శాస్త్రం పూర్తిగా 'స, రి, గ, మ, ప, ద, ని అనే సప్తస్వరాల్లో యిమిడి వున్నట్లే - సాహిత్యం కూడా కొన్ని అక్షరాల సముదాయంతో, సుస్వరబద్ధమై తెలుగు భాష ఉన్నది అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండు పర్యాయములు తెలుగు శాఖాధ్యక్షు లుగా పనిచేయడమే గాకుండా, తెలుగు విశ్వవిద్యాలయము, బాబుల్‌రెడ్డి ఫౌండేషన్ రసమయి, స్వర్ణ సావిత్రి, జ్యోత్స్న కళాపీఠం శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రా నిలయం, యువభారతి ఆదిగాగల ప్రముఖ సాహితీ నిలయాల్నుంచీ 14కు పైగా పురస్కారము లందు కున్న బహుముఖీన ప్రతిభా వంతుడు, సౌజన్యుడు. విద్యా వేత్తగా, పరిశోధకునిగా, పాల నాధ్యక్షునిగా, అధ్యాపకునిగా నాలుగు దశాబ్దాల సాహిత్య వ్యవసాయ క్షేత్రంలో సాహితీ సేద్యం చేస్తూ



55 మంది అభ్యర్థులను ఎం.ఫిల్. పి.హెచ్.డి. సిద్ధాంత గ్రంథాల మూల్యాం కరణకు మూలకుడు. రాష్ట్రంలోని ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రుల చరిత్ర రచించిన మేధావి సురవరం ప్రతాపరెడ్డి వైజయంతికి శివారెడ్డి గారే ప్రధాన సారధ్యం వహించారు. బెంగుళూరు కాకతీయ నాగార్జున, శ్రీకృష్ణదేవరాయ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాల పాఠ్య ప్రణాళికా సంఘాధ్యక్షునిగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి తాళ్ళపాక లఘుకృతులు వాఖ్యాతకర్తగా ఆయన ప్రమేయం లేని సంస్థ లేదన్నా, ఆయనవద్ద ఎందరెందరో సాహితీవేత్తలు శిక్షణలు పొందారన్నా అతిశయోక్తి కాదు. ఎదుటివారిని శక్తిని గుర్తించడం, ఎదుగుదల గల వేదజనిత తెలుగు భాషకూ, విశ్వవిద్యాలయానికి వన్నె తెస్తారని పరిపూర్ణ విశ్వాసం ఉన్నది. రాష్ట్రం బయట ఉన్న సాహితీవేత్తలను గుర్తించడంలో శివారెడ్డి శ్రద్ధ వహిస్తారని - క్లాసికల్ భాషగా గుర్తింపబడిన తెలుగు భాషలో కృషి చేస్తున్న రాష్ట్రేంధ్ర సాహితీవేత్తలకు గుర్తింపు తెస్తారని నిండు హృదయంతో నమ్ముతున్నాం. మహబూబ్ నగర్ జిల్లా కాలూరు గ్రామంలో జన్మించిన శివారెడ్డి ఉస్మానియా విద్యాలయం నుంచీ స్వర్ణపతాక గ్రహీతగా ఎం.ఎం.తెలుగు, ఎం.ఏ. సంస్కృతంలో ప్రధమ శ్రేణినొందారు. భావాల్లో, ఆచరణల్లో ప్రధమశ్రేణి ఉపాధ్యక్షునిగా కీర్తినొందుతూ - తెలుగు సాహితీ కాణాచియైన మద్రాసు రచయితలకు గుర్తింపు తెస్తారని ఆశిస్తూ వీరికి అభినందన శతములనందిస్తున్నాం.



# వేయి సంవత్సరాల చరిత్ర కలిగిన తోలు బొమ్మలాట!

**తొలినాటి జానపదాల్లో (ముఖ్యంగా గ్రామాల్లో) తోలు బొమ్మలాటి ఒక విశిష్టమైన జానపద కళగా, ఆబాలగోపాలమును రంజింపచేసింది.** చోళరాజుల కాలం నుంచీ ఈ కళ ఉన్నట్లూ, ఈ కళకు రాజపోషణ ఎక్కువగా ఉన్నట్లు చరిత్ర ఉన్నది.

ఆబాలగోపాలమూ అలరించిన ఈ 'తోలుబొమ్మలాట'కు 1000 సం॥ములకు పైగా చరిత్ర ఉన్నది. ఆరోజుల్లో కిరసనాయిలు దీపాలను వెలిగించే రోజుల్లో నాలుగు రోడ్ల కూడలిలో ఓ పందిరిలా వేదిక నిర్మించి, ముందుగా తెల్లగుడ్డను తెరగా కట్టి, లోపల పెద్ద పెద్ద కిరసనాయిల బుడ్ల కాగడాలను పెట్టి, చర్మంతో ఆడే బొమ్మలను తయారుచేసి, వాటికి అందంగా, రంగులు వేసి, ఓ చిన్న వెదురుబెత్తానికి కట్టి కాలూ చేతులను మనిషి నడుస్తున్నట్లుగానే ఆడా, మగా కళాకారులు ఆయా పాత్రలకు గొంతు ఎరువునిస్తూ, సందర్భశుద్ధిగా సంభాషణలను, పాటలను పాడుతూ - 'వీధి నాటకం చూస్తున్నట్టుగా రామాయణ, భారత గ్రంథాల్లోని సన్నివేశాలను ప్రజల హృదయాలను హత్తుకునేట్లుగా తెల్లవార్లూ ప్రదర్శించేవారు. కాలం మారడంతో పెట్రోమాక్సు (గ్లాసు లైట్లను) దీపాలను పెట్టి ప్రదర్శనలిచ్చేవారు. తోలుబొమ్మలాట ప్రదర్శన వివరాలు కావలసినవారు టి.పవర్‌కుమార్ (సెల్ 09441709516 మరియు 09441563380) సంప్రదించవచ్చు.

వీటిల్లో లంకాదహనం కథ బాగా ప్రాచుర్యం పొందింది. ఈ తోలు బొమ్మలాట ల్లోనే ఏ ప్రదర్శనం యిచ్చినను, మధ్య మధ్య జుట్టు బోలిగాడు, బంగారక్కల హాస్యప్రహసనం అందర్నీ ఆకట్టుకునేది.

ఈ జానపద కార్యక్రమానికి రాజులు, పాలకులు, ఊరి పెద్దల ప్రోత్సాహం ఉంటూండేది. నాటకరంగం విస్తృత విహారం చేసినను, తోలుబొమ్మ లాటలకు విఘాతం కలుగలేదు. ఇదే వృత్తిగా చేసుకొని ఎందరో జానపద కళాకారులు ఈ ప్రదర్శనలిచ్చేవారు. గ్రామాలు తగ్గడం, సినిమాలు రావడంతో ఈ కళను పోషించే వారు తగ్గిపోయారు. కానీ, ఆ వృత్తులు వారు కొందరు ఈ ప్రదర్శనలను ఇప్పటికీ ప్రదర్శిస్తూనే ఉన్నారు. కానీ రాష్ట్రప్రభుత్వం ఈ వృత్తి కళాకారులను ప్రోత్సహించక పోవడంతో వారు ఇతర వృత్తులను చేసుకుంటూ కొందరు మాత్రమే ఈ కళను విడిచిపెట్టలేదు. పొరుగు రాష్ట్రాలు జానపద కళలను ప్రోత్సహిస్తున్నప్పటికీ మన రాష్ట్రప్రభుత్వం ఈ కళలను ప్రోత్సహించకపోవడం విచారకరం. కాకినాడ సమీపంలోని మాధవపట్నంలో నివసించే కొన్ని కుటుంబాలు ఈ వృత్తికళను నమ్ముకుని ఉన్నాయని తెలుస్తూంది.

జి.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

# లేవండి, మేల్కోండి, ఇక నిద్ర చాలించండి!

## అన్ని కోర్కెల్నీ అన్ని దుఃఖాల్నీ అధిగమించే అద్భుత శక్తి మీ ప్రతి ఒక్కరిలోనూ వుంది. - స్వామి వివేకానంద



ధర్మం, నీతి, న్యాయం ఇవే భారతీయ జీవన విధానాలుగా వుండేవి. వైదిక సంస్కృతి, సనాతన ధర్మం, ఆచరించేవారం. హిందూ ధర్మంలోనే **సమస్తలోకాన్ సుఖినోభవంతు** అంటూ కొన్నివేల ఏళ్ళుగా చెపుతూ వస్తున్నాం. వాటినుండే మిగిలిన అన్ని ధర్మాలు పుట్టుకుని వచ్చాయి. "శరీర మాద్యం ఖలు ధర్మసాధనం" భగవంతుడి ప్రసాదితమైన ఈ మానవ శరీరం మోక్షసాధన కొరకూ మరియు ధర్మాన్ని నిబద్ధతగా పాటించటం కొరకే అని అర్థం. మనందరం భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు అంటూ పెరిగాం. సమభావం, సమధర్మం, సమానత్వం, సమన్యాయం అంటూ మన పూర్వీకులు మనల్ని పరిపాలించారు. హిందూ దేశమైన ఈ భూమిలో ఇతర మత న్యాయాలను కూడా అనుమతించాం. వారి ఇష్టాయిష్టాలు కూడా సహనంతో అంగీకరించాం. వారు కొంత కొంతగా బలం పుంజుకుని, బలిష్టులై ఈరోజు మనల్ని శాసించే రీతికి మనం బలహీనుల మయ్యాం. కారణం రాచరిక న్యాయం నుంచి మనం ప్రజాస్వామ్య న్యాయానికి చేసిన ప్రయాణంలో స్వప్రయోజనం అనే విషయం తలెత్తి, అది స్వార్థంగా మారి, అది ఓటు న్యాయంగా పరిణమించి, సహజంగానే సున్నిత మనస్కులు, సౌశీల్యం, ప్రేమించే హృదయంగలవారు అయిన మన మెతకతనాన్ని ఆసరాగా తీసుకుని మనల్ని పిరికిపందలుగాను, వెర్రివారిగాను మన నాయకులు తయారుచేసారు. మన నాయకులు పదవిప్రమాణం చేస్తూ, రాగద్వేషాలు లేకుండా, పక్షపాతం లేకుండా, చట్టబద్ధంగా నడుచుకుంటామంటూ ఆత్మసాక్షిగాను, మనస్సాక్షిగాను, భగవంతుని సాక్షిగాను చేసే ప్రమాణాలు ఏమవుతున్నాయి? ఎన్నికలవేళ అధికారం కోసం ఇరువర్గాలను రెచ్చగొట్టి, రావణకాష్టాలు రగిలించి మనల్ని వెర్రి వెధవల్ని చేస్తున్నారు ఈ నాయకులు. ఇక ప్రస్తుతానికి వస్తే దేశం భ్రష్టుపట్టిపోతోంది. పట్టించుకునే నాథులు, నాయకులు లేరు. యువతను సక్రమమైన రీతిలో నడపగలిగే నాయకుడు లేడు. అర్ధరాత్రి ఢిల్లీలో జరిగిన అత్యాచారం దేశమంతటా ఉలిక్కిపడేట్టు చేసింది. అది జరగకుండా అడ్డుకోవడానికి ఎన్నో రకాలుగా ఎవరికి తోచినది వారు చెప్పారు. కాని అర్ధరాత్రి ఎందుకు బయటకు వెళ్ళారు అని ఎవరైనా అడగగలిగారా? అలా ఒకరిద్దరు అడిగితే వారిని ఛాందసులు అంటూ వారి నోరు మూయించారు. ఇంతవరకూ మన భారతదేశంలో జరిగిన ఏ అల్లర్లకు సంబంధించిన కేసులు పరిష్కారం కాలేదు. కొన్ని కనీసం 30, 40 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా వున్నాయి. కోర్టు తీర్పులు వెలువడినా, వాటిని అమలుపరచకుండా తాత్సారం చేస్తున్నాం. ఇవన్నీ పదవి పోతుందనే ఓటు బ్యాంక్ రాజకీయమే. తప్పు ఎవరు చేసినా, వారికి శిక్ష పడినట్టయితే ఇంత దూరం వచ్చేది కాదు. మన దేశంలో పదో వంతు లేని శ్రీలంక తమ దేశ వ్యవహారంలో జోక్యం కూడదని మనకి గట్టిగా చెప్పింది. అలాగ మనం పాకిస్థాన్‌ను హెచ్చరించలేకపోతున్నాం. ఇస్లాం అంటూ మన దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ అన్ని రాష్ట్రాలలోనూ బాంబుదాడులు, విధ్వంసక చర్యలు జరిపారు. అది ఎవరూ చేసారో తెలుసు. ఎందుకు చేస్తున్నారో కూడా తెలుసు. అయినా దానిని మనం ఆపలేకపోతున్నాం. ఎందుకు? కొన్నిదేశాలలో ఆ దేశ సాంప్రదాయాలకు కానివారిని, నామరూపాలు లేకుండా చేసారు. ఉక్కుపాదాలతో అణచివేశారు. అక్కడ మిగతా ధర్మాల వారు అనాథలుగా బానిస బతుకు బతుకుతున్నారు. మనం ఎప్పుడూ అలా చెయ్యలేదు. మన దేశం ధర్మానికి పుట్టినిల్లు. అటువంటి విధ్వంసకర ఆలోచన మన దేశానికి లేదు. హిందువులు ఎవరిమీద దండయాత్రలు చెయ్యలేదు. వేరొక మతస్థుల ప్రార్థనా స్థలాలను కూల్చలేదు. ఇప్పటికి కాశీ, మధుర, అయోధ్య వెడితే గుండె తరుక్కుపోతుంది. రోజు ఆ కట్టడాలని చూస్తూ కూడా మనం ఓర్పు, సహనం వహించాం. వాటికి ప్రతీకారం తీర్చుకోలేదు. ఒకటి రాముడు పుట్టిన ఊరు, ఇంకొకటి కృష్ణుడు నడయాడిన ఊరు, ఒకటి సాక్షాత్ శివుడు వుండే ఊరు రోజూ కొన్నివేలమంది దర్శించే పుణ్యక్షేత్రాలు. అయినా ఇన్నేళ్లు మనం ఎంతో సహనం, ఓర్పు వహించాం. కాని బాబరు మసీదు, గుజరాత్ అల్లర్లు పేరు చెప్పి ఎన్ని రకాలుగా మనల్నీ, మన దేశాన్ని సర్వనాశనం చేస్తున్నా, సహిస్తూనే ఉన్నాం. కారణం మనం సహజంగా ప్రేమించే గుణం కలవాళ్ళం. దుష్టశిక్షణ అనేది భగవంతుని ధర్మం అని నమ్మేవాళ్ళం. మనం మన దేవుడిని ఎలా పూజించుకుంటామో అలాగే పరమత దైవాన్ని గౌరవించాం. వారికి వారి దేవుణ్ణి పూజించే వీలు కల్పించాం. అది మనకి మన పూర్వులు, ఋషులు, పెద్దలు నేర్పిన సంస్కృతి. ఇది మన సంప్రదాయం. అనాదిగా మనకు వస్తున్న ఆచారం. ఇలానే మనం చాలా కాలం నుండి జీవిస్తూ వస్తున్నాం. అందుకే ఇతర మతస్థులను ఆదరించాం. మన దేశంలోనే వుంటూ దేవుడు లేడు అనే నాస్తికులను ఆదరించాం. అన్నిరకాల సంస్కృతులను రక్షించుకోవాలనే మన ఉన్నత ఆశయం అవతలివారికి మనల్ని పిరికిపందలుగా చూపించింది. దీనివల్ల మనం సహనం కోల్పోయినందువల్ల జరిగే ఒకటి రెండు అల్లర్లను పెద్దవిగా భూతద్దంలో చూపిస్తూ, మన ఇంటిని కూలగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. విధ్వంసక చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. మన భారతదేశం, ప్రపంచానికి ఎంతో బోధించింది. శతాబ్దాల తరబడి ఎన్నో ఉపద్రవాలు తటస్థించినా, వెయ్యి సంవత్సరాలు విదేశీ పాలన క్రిందపడివున్నా, పర దేశీయులు మనల్ని ఎంతగా అణగద్రొక్కుతున్నా మన జాతి సజీవంగా వుంది. మన దేశ సంపద మన మహాత్ములు, ఋషులు. నేను మీకొక సవాలు చేస్తున్నాను. వేరే దేశంలో కాని, మతంలోకాని ఇంతమంది మహాత్ములు, ఋషులు, పుణ్య పురుషులను చూపించమని అడగండి. దానికి జవాబుండదు. ఇప్పుడు జరిగే ఈ వినాశానికి, విధ్వంసానికి ఒకటే మందు జనం నుండి నాయకులు రావాలి. లేదా నాయకుల చేత వారి తప్పు గ్రహించేటట్టు చేసి, అందరికి సమాన న్యాయం జరిగేట్టు చూడాలి. తప్పు జరిగినప్పుడు అందరూ ముక్తకంఠంతో దాన్ని ఖండించాలి. మొన్న జరిగిన దాడిలో ఎంతోమంది అమాయక ప్రజలు చనిపోయారు. అందులో ఒక్కొక్కరి వెనుక ఎన్ని బాధాకరమైన కథలున్నాయి. బ్రతికినా జీవచ్ఛవంలా బ్రతకవలసినవారు ఎంతమంది? ఈ తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందా లేక ఈ నాయకులు ఓర్పు వహించండి, సహనంతో ఉండండి. సంయమనం పాటించండి అంటూ కబుర్లు చెప్పి కాలం గడుపుతారా? పాకిస్థాన్‌కు బుద్ధి చెపుతారా? వేచి చూద్దాం. మన దేశానికి వ్యతిరేకంగా ఇటువంటి విధ్వంసక చర్యలు చేపట్టేవారిని, వారికి సహకరించినవారిని, సహాయపడేవారిని, తెలిసినా, తెలియనట్టుండేవారిని అందరిని కఠినంగా శిక్షించాలి. వారు ఎవరైనా సరే, అప్పుడే వారికి భయం వుంటుంది. దీని గురించి వీలయినన్నిసార్లు, వీలయినన్నచోట్ల మేధావులు, పెద్దలు, పిన్నలు ఈ చర్యను ఖండిస్తూ మాట్లాడాలి. ఆ చర్య చేసినవారిని, వారికి సహకరిస్తూ మాట్లాడేవారిని ఖండించాలి. ఇక్కడో వివేకానందుని సూక్తిని గుర్తుచేస్తున్నాను. **"మనమందరం శ్రమపడి పనిచేద్దాం. ఇది నిద్రపోవడానికి సమయం కాదు. భావి భారతోదయం మన చేతులపై ఆధారపడి ఉంది. ఆ తల్లి భరతమాత సంసిద్ధంగా వేచి వుంది. లెండి, మేలుకోండి. అదిగో శాశ్వతమైన ధర్మ సింహాసనంపై నవయౌవనంతో పూర్వాంకంలో దేదీప్యమానంగా వెలుగుతూ ఆశీనురాలై ఉన్న భారతమాతను చూడండి.** ఇది వంద సంవత్సరాల ముందు చెప్పిన మాట. అప్పటికి నిద్రపోతున్న వారిని చూచి బాధపడి ఆయన చెప్పినది. ఇంకా నిద్రపోతూనే వున్నాం. ఎప్పటికి మేలుకుంటామో? ●